అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 02 ఫిబ్రవరి 2026 పేజీలు : 04

# తెదేపాతోనే కురుబల గుర్తింపు

**- ప్రతి కుటుంబంలోనూ విద్యావంతులుగా ఎదగాలి....**
**- భక్త కనకదాసు విగ్రహావిష్కరణలో మంత్రి ,ఎంపీ బీకే , మాజీ మంత్రి, కేటీ శ్రీధర్, జగదీష్.**

**సోమందేపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

కురువ కులస్తులు విద్య రాజకీయ ఆర్థిక రంగాలలో వెనుకబడి ఉన్నారని అందుకోసం ప్రతి రంగంలో కూడా కురవలు రాణించాలని భక్త కనకదాసు విగ్రహ ఆవిష్కరణలో బీసీ సంక్షేమ జౌళి చేనేత శాఖామంత్రి సవితమ్మ హిందూపూర్ పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి మాజీమంత్రి శంకర్ నారాయణ ఏఐసిసి సభ్యులు ఏటి శ్రీధర్ సిపిఎం పార్టీ జిల్లా నాయకులు జగదీష్ లు పేర్కొన్నారు, ఆదివారం సోమందేపల్లి మండల కేంద్రంలో కురుబల ఆరాధ్యదైవం శ్రీభక్తకనకదాసు విగ్రహాన్ని మంత్రి సవితమ్మ, ఎంపీ బీకే పార్థసారథి, మాజీ మంత్రి శంకర్ నారాయణ,సీపీఐ జిల్లా అధ్యక్షుడు జగదీశ్, కేటి శ్రీధర్ తో విగ్రహాన్నిఆవిష్కరించారు. పట్టణంలోని కొత్తపల్లి క్రాస్ నుండి కనకదాసు విగ్రహం వరకు పెద్ద ఎత్తున మహిళలు జ్యోతుల మోస్తూ ర్యాలీగా ఎన్టీఆర్ సర్కిల్ కు చేరుకున్నారు విగ్రహావిష్కరణకు విచ్చేసిన ముఖ్య నాయకులు కొత్తపల్లి క్రాస్ వద్ద మిగతా 3లో...



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి, ఎంపీ, కేటి శ్రీధర్

# అంగరంగవైభంగా బొలికొండ శ్రీ రంగనాథస్వామి రథోత్సవం

-హాజరైన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



శ్రీరంగనాథస్వామి రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం (ఇన్‌సెట్లో ) ప్రత్యేక అలంకరణలో స్వామివారు

**గుత్తి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

మండలంలోని తొండపాడు గ్రామంలో శ్రీబొలికొండ రంగనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం స్వామివారి రథోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు గావించి అనంతరం రథాన్ని లాగారు. తెల్లవారుజామున జరిగిన కళ్యాణోత్సవానికి ఎమ్మెల్యే కుమారుడు గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం స్వామివారి కళ్యాణోత్సవాన్ని వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం జరిగి రథోత్సవానికి వేలాది మంది భక్తులు హాజరయ్యారు. గోవింద నామస్మరణతో పరిసర ప్రాంతాలు మారుమ్రోగాయి. ప్రతి ఏడాది మాఘమాసంలో స్వామివారి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఉత్సవాలకు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుండి పెద్దఎత్తున భక్తులు హాజరవుతారు. ఈ ఉత్సవాలు దాదాపు 14 రోజుల పాటు జరుగుతాయి. సోమవారం పారవేట, అశ్వవాహనంపై స్వామివారు దర్శనమివ్వనున్నారు. మంగళవారం వసంతోత్సవం, హంసవాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఇదే రోజు ఉత్సవాలు ముగియనున్నాయి. భక్తుల సౌకర్యార్థం ఆలయ కార్యనిర్వాణాధికారి శోభ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు గావించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ఆకర్షనీయంగా అలంకరించారు. ఎలాంటి మిగతా 3లో...



మడుగుతేరు లాగుతున్న భక్తులు

### గోవింద నామస్మరణతో

# మారుమ్రోగిన బుక్కరాయసముద్రం

- కన్నల పండుగలా శ్రీ కొండమీదరాయుని రథోత్సవం
- అఖండ జ్యోతిని తిలకించడానికి కొండపైకి పోటెత్తిన భక్తజనం

**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

గోవింద నామస్మరణతో మారుమ్రోగిన బుక్కరాయ సముద్రం కన్నులపండుగలా శ్రీ కొండమీదవేంకట రమణస్వామి రథోత్సవం అంగరంగ వైభవంగ నిర్వహించారు వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైనది మాఘశుద్ధ పౌర్ణమిరోజు జరిగే రథోత్సవం,న్నిటి రోజు శ్రీవారు సతీసమేతంగా శ్రీదేవి భూదేవితో శ్వేత గజవాహనం పై గ్రామంలో పురవీదుల దుండా ఊరేగుతూ పౌర్ణమి రోజు తెల్లవారుఝూమున గ్రామం లోని శ్రీ లక్ష్మినారాయణస్వామి దేవాలయంలో వేదపండితులు ఘనంగా కళాణ్యం నిర్వహించారు. స్వామి వారి వివాహం సందర్భంగా అనేక కట్నకానుకలు సమర్పిస్తారు.అనంతరం రథాన్ని లాగేముందు యజ్ఞం,పూర్ణహుతి నిర్వహిస్తారు. యజ్ఞాంతమున బలిహరణ నైవేద్యాన్ని రథంచులూ ఉండే బొమ్మలకు నివేదిస్తారు.యజ్ఞభస్మాన్ని ఘృతంతో కలిపిన రక్షను ప్రజలు భక్తిప్రవత్తులతో నుదట పెట్టుకుంటారు.శ్రీవారు ఉత్సవ మూర్తులను సూర్యప్రభవాహనం మీద తీసుకొచ్చి రథంపైన అవరోదించి మడుగు తేరును లాగారు.ఇది ఆంజనేయస్వామి దేవాలయం వరకు లాగారు.సాయింత్రం అక్కడనుండి బ్రహ్మన వీదివరకు లాగి తిరిగి యధాస్థానానికి తీసుకొచ్చారు.అరుణచలం తరహాలో బుక్కరాయసముద్రం దేవరకొండ చుట్టూ మూడు కిలోమీటర్ల గిరిప్రదక్షణ ఏర్పాటు చేశామన్నారు. అనంతరం అఖండ జ్యోతిని వెలిగించారు వాటిని తిలకించడానికి భక్తులు కొండ పైకి పోటెత్తారు.ఈ రథోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. ఎలాంటి అవాంచ సంఘటనలు జరగకుండ సిఐ ఫ్లయ్య ఎసై రాంప్రసాద్,గోవిందు ప్రత్యేక బలగాలతో గట్టి బందోబస్తు నిర్వహించారు. రథోత్సవం సందర్బంగ ఆటవస్తువుల దుకాణాలు, తినుబండారాలు,గాజుల అంగళ్లు వెలిశాయి, ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ,ఎంపీ అంబికా లక్ష్మినారాయణ తోపాలు దాతలు పలుచోట్ల అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రథోత్సవ విజయానికి కృషిచేసిన గ్రామ ప్రజలకు వివిద శాకల అధికారులకు దేవాదాయశాఖ ఈవో సాకే రమేష్‌బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




### ప్రపంచానికి వెలుగును నింపే మాఘపౌర్ణమికి

# ఆ గ్రామంలో అంధకారం

- అనాదిగా కొనసాగుతున్న వింత ఆచారం



ఖాళీ అయిన గ్రామం

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

ప్రపంచానికి వెలుగును నింపే మాఘపౌర్ణమికి ఆ గ్రామంలో అంధకారం నెలకొంటుంది. పున్నమి నాడు అక్కడ వెలుగులు కనిపించకూడదన్న వింత ఆచారం అనాదిగా కొనసాగుతోంది. పిల్లా పాపలు, పాడి పశువులతో సహా ఊరు వదిలి వెళ్ళిపోతారు. మాఘపౌర్ణమి ముగిసిన అనంతరం గ్రామానికి చేరుకుంటారు. ఈ వింత ఆచారం తాడిపత్రి మండలం తలారిచెరువులో కొనసాగుతోంది. మాఘపౌర్ణమి వచ్చిందంటే ఆ గ్రామం మొత్తం ఖాళీ అవుతుంది. పెంపుడు జంతువులు కోళ్ల కుక్కలతో సహా గ్రామస్తులు ఊరు విడిచి వెళ్లి పోవడం అక్కడున్న ఆచారం. తలారిచెరువు గ్రామంలో "అగ్గిపాడు" అనే పేరుతో కొన్నేళ్లుగా ఇదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. అగ్గిపాడు ఆచారాన్ని ఇటీవల గ్రామస్థులు వనభోజనాలుగా మార్చుకుని అందరూ ఒకచోట చేరి ఆటపాటలతో ఉల్లాసంగా గడుపుతారు. తాడిపత్రి పట్టణానికి 12 కిలోమీటర్ల దూరంలో ఆదాని సిమెంట్స్ ఫ్యాక్టరీ పక్కనే ఊరుచింతల పంచాయతి మజారా గ్రామం తలారిచెరువు. 400 సంవత్సరాల క్రితం ఓ బ్రాహ్మణుడు తన అనుచరులతో కలిసి గ్రామంపై దాడి చేసి దొరికిన ధాన్యాన్ని, ధనాన్ని దోచుకుని పోతుండగా గ్రామస్తులు దాడి చేసి అతన్ని తీవ్రంగా కొట్టి హతమార్చారు. ఆ బ్రాహ్మణుడు మరణించే ముందు గ్రామం సుభిక్షంగా వుండరాదని, పుట్టిన వెంటనే బిడ్డలు మరణిస్తూ కరువు కాటకాలతో అల్లాడుతూ నష్టపోవాలని శపించడం జరిగింది. అప్పటి నుంచి గ్రామంలో వంటలు పండక, పుట్టిన బిడ్డలు మరణిస్తుండడంతో కొంత మంది చిత్తూరు జిల్లా చంద్రగిరి పట్టణానికి వెళ్లి అక్కడి జ్యోతిష్యున్ని కలవాలని గ్రామస్థులకు సలహా ఇచ్చారట. జ్యోతిష్యున్ని కలిసిన గ్రామ పెద్దలకు ఆయన ఈ విషయాన్ని చెప్పాడని ప్రతీతి. గ్రామంలోని వారు మాఘచతుర్ధదశి అర్ధరాత్రి నుంచి పౌర్ణమి అర్ధరాత్రి వరకు గ్రామంలో అగ్గిని రాజేయకుండా వెలుతురు లేకుండా గ్రామం వదిలి దక్షిణం వైపు వెళ్లాలని చెప్పారట. ఆయన సలహా మేరకు అగ్గిపాడు ఆచారాన్ని పాటిస్తున్నారు స్థానికులు. గ్రామానికి దక్షిణంవైపు వున్న హాజివలి దర్గాకు వెళ్లి ఒక రోజు అక్కడే గడిపి మరుసటి రోజు గ్రామానికి చేరుకుంటారు. ఈ వింత ఆచారంపై గ్రామస్తుల అభిప్రాయాలు ఇలా వున్నాయి.



ఊరివిడిచి వెళ్లిపోతున్న గ్రామస్తులు



ఇళ్లకు తాళాలు వేసిన దృశ్యం



హాజివలి దర్గాలో చెట్టు కింద సేదతీరుతున్న గ్రామస్తులు

**జయరామిరెడ్డి. సుదర్శనరెడ్డి (తలారిచెరువు గ్రామం) :**

మాఘపౌర్ణమి రోజు గ్రామస్తులతో పాటు వారి బంధువులతో కలిసి సమీపంలోని హాజివలి దర్గాలో గడుపుతారు. పశువులు, పిల్లలు, ముసలివారితో సహా గ్రామం వదిలి మాఘచతుర్ధశి అర్ధరాత్రి నుండి మాఘపౌర్ణమి అర్ధరాత్రి వరకు ఎవరు ఊరిలోకి రారు. గ్రామంలో అగ్గిని ఎవరు వెలగించకుండా లైట్లు వెలిగించకుండా ఆచారం కొనసాగిస్తున్నారు.

**కృష్ణమూర్తిరెడ్డి (తలారిచెరువు గ్రామం) :**

శతాబ్దాల క్రితం జరిగిన ఓ ఘటన ఆధారంగా కొనసాగుతున్న సాంప్రదాయాన్ని ఇప్పటికీ పక్కాగా పాటిస్తున్నారు. ఇలా చేస్తే గ్రామంలో ఎటువంటి నష్టం జరగకుండా గ్రామస్తులకు మంచి జరుగుతుందని వారి నమ్మకం. ముందు నుంచి పాటిస్తున్న ఆచారాన్ని యువత కొనసాగిస్తున్నారు.

### గోవిందా... గోవింద

# వైభవంగా వేంకటరమణుని బ్రహ్మారథోత్సవం



బ్రహ్మరథోత్సవం దృశ్యం



పర్యవేక్షిస్తున్న ఆలయ చైర్మన్ భగీరతి నవీన్

**హిందూపురం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

హిందూపురం పరిసర ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన పేట శ్రీ వెంకటరమణ స్వామి బ్రహ్మరథోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ పాలకమండలి చైర్మన్ భగీరథి నవీన్ చంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. బంగారు కవచ అలంకరణలో స్వామివారు కొలువుదీరారు. వేకువజామున విశేష అభిషేకాలు ప్రత్యేక హోమాలు నిర్వహించిన తర్వాత మధ్యాహ్నం కొల్హాపురమ్మ ఆలయం నుంచి శ్రీ మహాలక్ష్మి ఈ ఆలయానికి వచ్చింది. తదుపరి మధ్యాహ్నం మూడు గంటల సమయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారు ఉత్సవ మూర్తులను గోవింద నామస్మరణ చేస్తూ భక్తులు రథం పై ప్రతిష్టింపజేశారు. అనంతరం జై శ్రీరామ్.. గోవిందా.. అంటూ మిగతా 3లో...

# అధైర్య పడకండి...భవిష్యత్తు వైసీపీదే..!!

- చంద్రబాబు దుర్మార్గపు పాలన పరాకాష్టకు చేరింది
- అంబటిపై హత్యాయత్నం హేయమైన చర్య
- కూటమి ప్రభుత్వ పాలనపై అనంత నిప్పులు



మాట్లాడుతున్న అనంత వెంకటరామిరెడ్డి

**గుంతకల్లు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

అధైర్య పడవద్దని భవిష్యత్తు వైసీపీదేనని ఆ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో చంద్రబాబు దుర్మార్గపు పాలన పరాకాష్టకు చేరిందని మండిపడ్డారు. వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త వై.వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం గుంతకల్లప్ప కళ్యాణమండపంలో నియోజకవర్గ స్థాయి పార్టీ సంస్థాగత ని ర్మాణ కార్యక్రమం నిర్వహించారు. టాస్క్‌ఫోర్స్ సభ్యులు రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి (సమన్వయం) వజ్ర భాస్కర్‌రెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ మాజీ మంత్రి అంబటి రాంబాబుపై టీడీపీ గుండాలు హత్యాయత్నం చేయ డాన్ని తీవ్రంగా ఖండించారు.

ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమన్నారు. పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని రెడ్ బుక్ రాజ్యాం గాన్ని అమలు చేస్తున్నా రని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హిందువుల విశ్వాసాలను మంటగలుపుతున్నారని మండిపడ్డారు. పవిత్రమైన తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిపారని సిఎం హోదాలో చంద్రబాబు దుష్ప్రచారం చేశారని దుయ్య బట్టారు. సీబీఐ సిట్ నివేదికలో జంతువుల కొవ్వు లేదని తేలడంతో ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ డైలమాలో పడ్డారన్నారు. వాస్తవా లను పక్కదోవ పట్టించేందుకు శత విధాల ప్రయత్నం చేస్తూ విఫల మవుతు న్నారని పేర్కొ న్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలపై గవర్నర్ జోక్యం చేసుకోవాలని కోరారు. టాస్క్ ఫోర్స్ సభ్యులు రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ జగన్ 2.0లో కార్య కర్తలకు పెద్ద పీట వేస్తు న్నట్లు తెలి పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్ని కల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచే యాలని పిలుపుని చ్చారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కా ర్యకర్తలను కంటికి రెప్పలా కాపా డుకుంటామ న్నారు. నియోజకవర్గ సమ న్వయకర్త వైవిఆర్ మాటా ్లడుతూ గ్రామస్థాయి కమిటీల్లో కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పని చేయా లన్నారు. ఏ కార్యకర్తను ఇబ్బంది పెట్టినా డిజిటల్ బుక్‌లో పేర్లు నమోదు చేయాలని కోరారు. రానున్న రోజుల్లో ఎంత టి వారైనా మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామన్నారు. ఇదిలా ఉండగా సమావేశానికి అనుకున్న స్థాయి కన్నా కార్య కర్తలు వేలాదిగా తరలిరావడంతో కళ్యాణ మం డపంలో కూర్చోవడానికి చాలా మంది కుర్చీలు లేక ఇబ్బంది పడ్డారు. సమా వేశం విజయవంతం కావడంతో కార్యకర్తల్లో నూత న ఉత్సాహం కనిపించింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌ప ర్సన్ భవాని, వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, జిల్లా కార్యదర్శి చిన్నబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రామాం జనేయులు, నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మకు మించిన దైవం లేదు

- బొమ్మ పర్తి జయలక్ష్మిపురంలో ఘనంగా జయలక్ష్మిమాత ఆరాధనోత్సవం
- వందలాదిగా తరలివచ్చిన జనం
- దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ

**రాప్తాడు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

తల్లికి మించిన దైవం లేదని అమ్మను పూజిస్తే దైవానుగ్రహం లభిస్తుందని నిత్యం మనం జన్మనిచ్చిన తల్లిని తల్లితండ్రులను పూజిస్తూ ప్రేమిస్తూ ఉండాలని మైసూరు దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు రాప్తాడు మండలం బొమ్మపర్తి జయలక్ష్మిపురం గ్రామం నందు స్వామీజీ మాతృమూర్తి జయలక్ష్మిమాత ఆరాధన ఉత్సవాలు ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామీజీ జయలక్ష్మిమాత దత్తాత్రేయుడు శివునికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ మాట్లాడుతూ.. ఈరోజు జయలక్ష్మిమాత ఆరాధన ఉత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయుష్షు ఆరోగ్యం లభిస్తుందని అందరికీ మంచి జరగాలని అమ్మను ప్రార్థించానని అమ్మ శివ భక్తురాలని జయలక్ష్మిమాత అనుగ్రహం తోనే తనకు అన్నీ శక్తులు లభించాయని అన్నారుదత్త పీఠం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆధ్యాత్మిక చింతన పెంపొందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవాటు చేసుకోవాలని దైవ అనుగ్రహం పొందాలంటే నిత్యం సేవా చేస్తూ ఉండాలని ఏదో విధంగా దైవ కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు దత్తపీఠం జయలక్ష్మిపురంలో ఉచిత కంటి శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరిగిందని దత్త క్రియాయోగ తరగతులు నిర్వహించామని అందరికీ మంచి జరగాలని స్వామీజీ అన్నారు. శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆధ్వర్యంలో తెప్పోత్సవం రథోత్సవం జయలక్ష్మిమాతాకు నిర్వహించారు. ఈ ఏడాది నుంచి ప్రతి ఏడాది ఈ కార్యక్రమాలు జయలక్ష్మిపురంలో బొమ్మ పరిధిలో తెప్పోత్సవం రథోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ప్రకటించారు జయలక్ష్మి పురంలో ఇప్పటికే వేద పాఠశాల ఇక్కడ నిర్వహిస్తున్నామని ఇంకా భవిష్యత్తులో జయలక్ష్మి పురంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని భక్తులందరూ సద్వినియోగం చేసుకొని భాగస్వాములు కావాలని శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు జయలక్ష్మి మాత పూజలు అనంతరం స్వామీజీ భక్తులందరికీ దర్శనమిచ్చి ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు కుటుంబ సమేతంగా ప్రత్యక్ష దైవం శిరిడి సాయి సినిమా షిరిడి సాయిబాబా పాత్రధారి మచ్చ రామలింగారెడ్డి స్వామీజీని దర్శించుకున్నారు కార్యక్రమంలో మైసూర్ దత్తపీఠం ప్రతినిధులు శ్రీనాథ్ దత్త మందిరం ప్రతినిధులు నారాయణ శర్మ తిరుపాల్ రెడ్డి నాయుడు తదితరులు పాల్గొన్నారు. శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఐదు రోజులపాటు అనంతపురం జిల్లాలో వివిధ కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు చేశారు అనంతపురం నగరంలోని అనంత వేదికను ప్రారంభించిన అనంతరం జయలక్ష్మిపురంకి చేరుకున్న స్వామీజీ భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజుతో గణపతి సచ్చిదానంద స్వామీజీ కార్యక్రమాలు అనంతపురం జిల్లాలో ముగిశాయి. రేపు గణపతి సచ్చిదానంద స్వామీజీ బయలుదేరి మైసూర్‌కి వెళ్తారు.



ఆరాధనోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

02ATP01_02ATP01.qxd 01-02-2026 PM 11:07 Page 1





ఆంజనేయ స్వామి రథాన్ని లాగుతున్న మాజీ ఎమ్మెల్సీ పున్నమిల తిప్పేస్వామి,భక్తులు.

# రమనీయం రథోత్సవం

**మడకశిర టౌన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

మడకశిర పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవాన్ని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లతో పాటు భక్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామివారి, ఉత్సవ విగ్రహాలను పల్లకిలో రథం వద్దకు తీసుకొచ్చి వివిధ రకాల పూలతో ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల కోలాహలం మధ్య రథాన్ని దేవాలయం నుంచి తూర్పు వైపు భక్తులు లాగారు. రథోత్సవం జరుగుతున్న సమయంలో శ్రీరామ శ్రీరామ అనే నామస్మరణతో పట్టణంలో మార్మోగింది. అదేవిధంగా ఆలయానికి చేరుకున్న భక్తులు నైవేద్యం తయారు చేసి స్వామి వారికి నైవేద్యం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా స్వామివారి ని దర్శించుకున్న భక్తులకు అన్న, ప్రసాదాలు వడ్డించారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహా రాజు. నాగరాజు.తిమ్మరాజు. కౌన్సిలర్లు. మహిళలు. భక్తులు. తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పై అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు సరైనవి కావు

**మడకశిర ఫిబ్రవరి 01 ప్రభాతవార్త**



సింగల్ విండో డైరెక్టర్ చంద్ర శేఖర్

రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజం, కానీ మాజీ మంత్రి అంబటి రాంబాబు 4సార్లు ముఖ్య మంత్రి గా 4సార్లు బాధ్యతా యుతమైన ప్రతిపక్ష నాయకుడిగా తెలుగు రాష్ట్రాల్లో బాధ్యత పదవులు నిర్వహించిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుదు ని ఉద్దేశించి ఉపయోగించిన భాష అత్యంత హేయమైనది. ఒక బాధ్యతాయుతమైన పదవిలో పనిచేసిన వ్యక్తి ఇలాంటి "బూతు పురాణం" అందుకోవడం దారుణం అని చంద్రశేఖర్ తెలిపారు. అంబటి రాంబాబు వాడిన పదజాలం కేవలం రాజకీయ విమర్శ మాత్రమే కాదు, అది వ్యక్తిగత దూషణ మరియు అసభ్యతతో, సంస్కారహీనమైన భాషతో కూడుకున్నదని, ప్రజల మధ్య విద్వేషాలను ప్రేరేపించేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అసభ్య పదజాలంతో మాట్లాడటం చట్టరీత్యా నేరమని అన్నారు. సమాజంలో ఇలాంటి ధోరణిని అరికట్టాలంటే, ఇలాంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయ నాయకులు మాట్లాడే ప్రతి మాట సమాజంపై ప్రభావం చూపుతుందని అధికారంలో ఉన్నా లేకపోయినా, భాషలో హుందాతనం పాటించడం కనీస ధర్మమని చంద్రశేఖర్ అన్నారు. అంబటి రాంబాబు వ్యాఖ్యలు ముమ్మాటికీ ఖండించదగినవి. అంబటి రాంబాబు మాట్లాడిన మాటల వలన ఈరోజు గుంటూరులో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.కావున ఇలాంటి పరుష పదజాలాన్ని ఏ పార్టీ నాయకుడైనా కానీ ఉపయోగించకూడదని ప్రజలు రాజకీయ పార్టీల భవిష్యత్తుని నిర్ణయిస్తారని అలాకానిపక్షంలో ప్రస్తుతం మీ రాజకీయ పార్టీకి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పినా కూడా నీకు బుద్ధి రాలేదని ఇకనైనా ఉందాతనంగా వ్యవహరించాలని రాంబాబు లాంటి నాయకులందరికీ ఈ సందర్భంగా హితువు పలికారు.

### నారాయచంద్రబాబు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన
## అంబటి రాంబాబు పై లక్ష్మీనారాయణ ధ్వజం

**మడకశిర ఫిబ్రవరి 01 ప్రభాతవార్త**



లక్ష్మీనారాయణ

మడకశిర పట్టణం లో జరిగిన సమావేశం లో రాష్ట్ర కుంచటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ప్రపంచమే రాష్ట్రం వైపు చూసేలా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారని, ప్రధాని మోదీ సహా ప్రపంచ స్థాయి నేతలకు చంద్రబాబు ఒక ఆదర్శం అని, రాష్ట్రంలో మళ్ళీ బూతుల సంస్కృతిని తెరపైకి తెస్తున్న వైసీపీ నేత అబంటి రాంబాబు రాజకీయాన్ని కలుషితం చేస్తూ మాట్లాడుతున్నారని , గతంలో అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు కుటుంబాన్ని అంబటి రాంబాబు అవమానించారు. నేడు అంబటి ఒక ఆంబోతులా ప్రవర్తిస్తూ చంద్రబాబుపై దుర్భాషలాడుతున్నారని అంబటి రాంబాబును రాజకీయాల నుంచి బహిష్కరించాలని, రాజకీయాలు వదిలి ఇంట్లో మసాజ్‌లు చేయించుకోవడం అంబటికి ఉత్తమం అని తెలియజేశారు. వైసీపీ నాయకుల ఇలాంటి ప్రవర్తన చూసి రాష్ట్ర ప్రజలు గత ఎన్నికల్లో 11 సీట్ల కు పరిమితం చేసిన ఇంకా వైసీపీ నాయకులకు బుద్ధి, ప్రవర్తన మార్చుకోలేదని, ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తు లో పార్టీ నామ రూపాలు లేకుండా పోతుందని ఆయన ద్వజమెత్తారు.

## భక్తజన సందోహం నడుమ కోడి రంగనాథస్వామి బ్రహ్మరథోత్సవం



భక్తజన సందోహం నడుమ కోడి రంగనాథస్వామి బ్రహ్మరథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**లేపాక్షి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

లేపాక్షి మండల పరిధిలోని సిరివరంలో వెలసిన శ్రీకోడి రంగనాథస్వామి బ్రహ్మరథోత్సవం ఆదివారం భక్తజన సందోహం నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయంలో స్వామివారికి ఆలయ ట్రస్ట్ రామచంద్రరావు ఆధ్వర్యంలో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో స్వామివారిని సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో మాజీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్, టిడిపి నేతలు నాగరాజు, టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ఆనంద్‌కుమార్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కిష్టప్ప, మారుతిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత రంగనాథస్వామి ఉత్సవ విగ్రహాలను ఆలయ కమిటీ సభ్యులు ఊరేగింపుగా బ్రహ్మరథం వరకు మోసుకొచ్చారు. ఈ సందర్భంగా వీరభద్ర వేషదారులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్వామివారిని రథంపై ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరినామస్మరణతో బ్రహ్మరథోత్సవం గ్రామ వీధుల గుండా ముందుకు సాగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఆవులరెడ్డి, గోపిదేవరపల్లి అనిల్‌కుమార్, సంజుగౌడ్, రఘు, ఎంపిటిసి మంజునాథ్, గంగాధర్, రామచంద్ర, కొండూరు సర్పంచు సిద్ధార్థ్, కంచిసముద్రం చంద్రశేఖర్‌గౌడ్, బిజెపి మండల కన్వీనర్ నర సింహమూర్తి, వైకాపా నాయకులు చోళ సముద్రం గోపి, బాలు, కదిరప్ప, జయరాంరెడ్డి, గోపాల్ రెడ్డి, తిప్పన్న, గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు.



కోడి రంగనాథస్వామి ఉత్సవ విగ్రహాన్ని అలంకరించిన దృశ్యం

## నట కిరీటికి చక్రవర్తి సన్మానం

**హిందూపురం టౌన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



సన్మానం చేస్తున్న చక్రవర్తి

తెలుగు సినీ పరిశ్రమలో హాస్యంతో పాటు నవర సాలను పలికించిన నటకిరీటి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ "పద్మశ్రీ "అవార్డు వచ్చిన హిందూపురం మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షులు చక్రవర్తి ఘనంగా సత్కరించారు. ఆదివారం హైదరాబాద్ లోని రాజేంద్ర ప్రసాద్ స్వగృహం లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు.

## యాదవ సంఘం యూత్ అధ్యక్షులుగా యుగంధర్

**హిందూపురం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



నియామక పత్రం అందుకుంటున్న యుగంధర్

అఖిల భారతీయ యాదవ మహాసభ హిందూపురం నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీ నాయకులు యుగంధర్ నిమితులయ్యారు. ఈ మేరకు సంబంధిత నియామక పత్రాన్ని ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ యాదవ కులస్తుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పటిలాగే శక్తి వంచన లేకుండా పని చేస్తానని పేర్కొన్నారు.

## ఆధ్యాత్మిక కవి శ్రీసంత్ గురుదాస్ 643 జయంతి



జయంతి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**పెనుకొండ ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ,మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతాల సురేష్ సత్యసాయిజిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ఆదేశాల మేరకు, సమానత్వం,మానవత్వం అనే భక్తి మార్గాలను బోధించిన ఆధ్యాత్మిక కవి శ్రీ సంత్ గురురవిదాస్ 643వ జయంతినీ సత్యసాయి జిల్లా కార్యాలయంతో పాటు జిల్లా లోని పలు మండలాల్లో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కె .గోపినాథ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రవిదాస్ జీవిత గాధను,ఆయన ప్రజలకు ఆధ్యాత్మి కతను భోదించడం జరిగిందని తెలిపారు. మహారాష్ట్ర ప్రజలు ఆ మహనీయుని అడుగుజాడలు అనుసరించి వారి జీవితాలను పూనీతం చేసుకున్నారని గోపినాథ్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ పాల్గొని సంత్ రవి దాస్ జన్మవృతంతాన్ని తెలియజేస్తూ మరియు జీవిత గాధను భక్తి మార్గంలో పయనింపజేసీ ప్రజలకు హితభోధను భోధించి మంచి మంచి గ్రంధాలను రచించారాని నాయకులకు కార్యకర్తలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నడిపించిన కన్వీనర్ రామాంజికి, కో కన్వీనర్లు అనిల్ కుమార్, సురేష్ గోపి, మంజునాథ్‌లకు కే.గోపినాథమరియు గుడిసె దేవానంద్ ధన్యవాదములు తెలియజేసారు.

## వైభవంగా ఏలుకోటి మైలారలింగేశ్వర స్వామి ధోణీ సేవ



ధోని సేవ దృశ్యం

**అమరాపురం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మద్దనకుంట గ్రామంలో వెలసిన శ్రీ మైలారలింగేశ్వర స్వామి దేవాలయం నందు మాఘశుద్ధపౌర్ణమి సందర్భంగా ఏలు కోటి మైలార లింగేశ్వర స్వామి ధోణీసేవ కార్యక్రమాన్ని ఆదివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామివారికి విశేష పూజలను నిర్వహించారు. అదేవిధంగా గోరవయ్యలచే మైలార లింగేశ్వర స్వామికి ప్రీతిపాత్రమైన ధోణీపూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం మైలారలింగేశ్వరస్వామి ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా పూలతోఅలంకరణ చేసి విశేష పూజా కార్యక్రమాలను వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలార లింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు జెసిబి శివలింగప్ప, ఆయితార లింగప్ప, ఎంబి తిప్పేస్వామి, కేయం దేవన్న, మరియు ఆలయ కమిటీ సభ్యులు కులబంధువులు, గ్రామస్తులు అత్యధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## జనసేన నాయకుడికి చిలకం పరామర్శ

**ధర్మవరం, ఫిబ్రవరి1,ప్రభాతవార్త**

మండల పరిదిలోని నిమ్మలకుంట గ్రామానికి చెందిన అశోక్ కుమార్ ఇటీవల బుక్కపట్నం మండలం సిద్ధరాంపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్సలు చేయించుకుని ఇంటివద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకుని అశోకుమార్ ను నిమ్మలకుంట గ్రామానికి వెళ్లి పరామర్శించి అనంతరం కుటుంబసభ్యులను ఆరాతీసి మెరుగైన వైద్యం చేయించాలిచేయించాలని చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



పరామర్శిస్తున్న చిలకం

## బాలికా విద్యకు భరోసా కల్పిస్తున్న కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాలు

**- సత్యసాయి జిల్లా జిసిడివో అనిత**

**బత్తలపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



జీసీడీఓ అనిత

కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయం లో విద్య నభ్యసిస్తున్న విద్యార్థినులకు బాలికా విద్య, సంరక్షణకు కేజీబీవీలు భరోసా కల్పిస్తున్నాయని సత్యసాయి జిల్లా జిసిడిఓ అనిత పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని సంజీవపురం వద్ద గల కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాన్ని జిసిడిఓ అనిత సందర్శించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ గుల్జార్ బేగంతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిసిడిఓ అనిత మాట్లాడుతూ నేటి నుంచి (ఈనెల రెండవ తేదీ) ఆరవ తేదీ వరకు సత్యసాయి జిల్లాలోని 30 మంది కేజీబీవీ ప్రిన్సిపాల్స్, 12 మంది వార్డన్లకు 5 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కేజీబీవీల్లో విద్య నభ్యసిస్తున్న అణగారిన కులాల విద్యార్థినుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టు, పాఠశాల విద్య,అక్షరాస్యత విభాగం,జాతీయ విద్యా ప్రణాళిక, పరిపాలన సంస్థ సంయుక్త సహకారంతో కేజీబీవీ టైప్3,4 ప్రిన్సిపల్స్,వార్డెన్లకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణలో జాబ్ రోల్స్, అడ్మినిస్ట్రేషన్, సమస్యల పరిష్కారం, అక్టివిటీ బేస్డ్ శిక్షణ, ఎనలైజర్,గ్రూప్ అక్టివిటి,మిషన్లైఫ్ అక్టివిటి వాటితోపాటు బిల్లింగ్,ఐసీటీ ఫైనాన్సియల్ మెనేజ్మెంట్పై ఫండ్స్ ఎలా వినియోగించాలి,బిల్ ఏ విధంగా తయారు చేయాలి అనే అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. అనంతపురం జిల్లాలోని బుక్కరాయసముద్రం వద్ద గల విజయభారతి బిఈడి కళాశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శిక్షణ కార్యక్రమానికి మాస్టర్ ట్రైనర్లు, రిసోర్స్ పర్సన్లు పల్నాడు జిల్లా జిసిడివో రేవతి, రాయచోటి డైట్ లెక్చరర్ ఉష మాధురి, బుక్కపట్నం డైట్ లెక్చరర్ రాధిక, మాలతి తదితరులు హాజరై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ సర్వేయర్ల ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఎంపిక



ప్రమాణం చేస్తున్న నూతనంగా ఎన్నికైన సర్వేల సంఘం

**పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం శ్రీ సత్య సాయి జిల్లా ఎన్నికలను పుట్టపర్తి లోని సాయిఆరామంలో ఆదివారం నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారిగా ఎం కే సురేష్, దినేష్ రెడ్డి వ్యవహరించగా వారి ఆధ్వర్యంలో ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్వహించారు. శ్రీ సత్య సాయి జిల్లా సర్వేర్ల సంఘం అధ్యక్షునిగా ఎన్ వినోద్ కుమార్ రెడ్డి ఎంపికయ్యారు. అదేవిధంగా ఉపాధ్యక్షుడిగా రెడ్డి శేఖర్, సెక్రటరీగా ప్రదీప్, జాయింట్ సెక్రెటరీగా సురేష్, ట్రెజరర్ గా అయుబ్ ఖాన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బాబ్జాన్, షరీన్, నందిని, అపర్ణ రెడ్డి, హరీష్ కుమార్, నారాయణ ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా ఎంపికైన వారిని జిల్లాలోని సర్వేర్లు అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నా ఎంపికకు కృషిచేసిన, ఏపీ సర్వేర్ల సంఘం రాష్ట్ర నాయకులకు, జిల్లా సర్వేర్లకు, కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని సర్వేర్ల సమస్యలను రాష్ట్ర నాయకుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఉచితసేవలు ప్రారంభం




ఉచిత సేవలను ప్రారంబిస్తున్న ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బీకే ముత్యాలప్ప

**ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

ఏపీటీఎఫ్ ధర్మవరం జోన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుని ఉపాదాయ్యలకు అన్ని విభాగాల ఉద్యోగులకు సేవలను ఉచితంగా అందజేస్తామని ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బీకేముత్యాలప్ప తెలిపారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో ఉన్న పెన్సనర్స్ భవనంలో ఉచిత సేవలు ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు 202526 ఆర్థికసంవత్సరానికి సంబంధించిన ఇన్కమ్ టాక్స్,రిటర్న్స్ ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 8గంటల వరకు ఈ సదుపాయం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లాకార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్ వాసుకుమార్. జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు శంకరనారాయణ, హేమంత కుమార్, ధర్మవరం మండల అధ్యక్షులు శివానంద. ప్రదానకార్యదర్శి ఈశ్వరయ్య, గౌరవ అధ్యక్షులు బయన్న, జిల్లా కార్యవర్గసభ్యులు బాలయ్య, పట్టణ అధ్యక్షులు గోపీ, అంజినాయక్, సీకేపల్లిమండల అధ్యక్షులు రామకృష్ణ,రామగిరిమండల అధ్యక్షులు రామాంజినేయులు, జిల్లాటెక్నీకల్ కమిటిసభ్యులు జగదీశ్, అన్నంచంద్ర, పెద్దఓబిళేశు, సీనియర్ నాయకులు నాగప్ప, సంజీవప్ప, వెంకటరమణ పాల్గొన్నారు.

## జిల్లా సబ్ జూనియర్ షూటింగ్ బాల్ జట్టుకు విద్యార్థుల ఎంపిక



జిల్లా సబ్ జూనియర్ షూటింగ్ బాల్ జట్టుకు ఎంపికైన విద్యార్థులు

**ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

సబ్ జూనియర్ షూటింగ్ బాల్ బాలబాలికల శ్రీసత్యసాయిజిల్లా జట్టుకు ఎంపికైనట్టు జిల్లా షూటింగ్ బాల్ అసోషియేషన్ ఆఫ్ ప్రసిడెంట్ శీను, జిల్లా కార్యదర్శి ఉదయికిరణ్ లు తెలిపారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహించిన ఎంపిక పోటీలలో 80 మంది బాలబాలికలు పాల్గొన్నారు. ఈ పోటీలకు పట్టణంలోని కాకతీయస్కూల్, జీవన్ జ్యోతిస్కూల్, యశోదస్కూల్, రిషివిద్యాలయ, జీవానంద, గాయత్రి పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థులు ఈనెల 14,15 తేదీలలో గుంటూరుజిల్లా బాపట్లలో జరిగే సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు నాగేంద్ర,వీర, గణేశ్, మనీ, షెక్షావలి అభిలాష్ , జహీరాఖాన్; నరేశ్ల పాల్గొన్నారు.

## వైభవంగా సత్య సాయి గిరిప్రదక్షిణ



సత్యసాయి రథాన్ని లాగుతున్న భక్తులు

**పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 01 ప్రభాతవార్త**

పుట్టపర్తి పురవీధులలో శ్రీ సత్యసాయి గిరిప్రదక్షిణ వైభవంగా జరిగింది. ప్రతి పౌర్ణమికి ఆనవాయితీగా నిర్వహిస్తున్న శ్రీ సత్యసాయి గిరిప్రదక్షిణ 7 కిలోమీటర్ల పాటు నిర్వహించారు. ఆదివారం సాయంత్రం గణేష్ గేటు నుండి ప్రారంభమై గోకులం, గణేష్ సర్కిల్, పెట్రోల్ బంక్ ,చింతతోపు ,గోవిందపేట, శివాలయం ,గోపురం రోడ్డు ,మీదుగా ఈ కార్యక్రమం జరిగింది. గిరిప్రదక్షిణ పురస్కరించుకొని సత్యసాయి చిత్రపటాన్ని ప్రత్యేకతలో ఉంచి రంగురంగు పుష్పాలతో సుందరంగా అలంకరించారు. సత్యసాయి గీతాలు ఆలపిస్తూ ఉండడంతో సాయినామస్మరణతో పుట్టపర్తి పురవీధులు మారుమ్రోగాయి. ఈ కార్యక్రమంలో వందలాది మందు దేశ విదేశీ భక్తుల పాల్గొన్నారు.

## పద్మశాలీలు రాజకీయంగా రాణించాలి

**- రాయలసీమ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కొంకతి లక్ష్మీనారాయణ**



ఐక్యత సాడుతున్న పద్మశాలి సంఘం నాయకులు.

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త**

పద్మశాలీలు తమ ప్రతిభను చాటి రాజకీయ రంగంలో రాణించాల్సిన ఆవశ్యకత ఉన్నదని రాయలసీమ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కొంగతి లక్ష్మీనారాయణ అన్నారు.ఆదివారం అనంతపురం నగరంలో పద్మశాలి కళ్యాణ మండపంలో జరిగిన అనంతపురం జిల్లా పద్మశాలి సంఘం సభ్యుల సమావేశం రాయలసీమ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కొంగతి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా గత లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బీసీలలో సగభాగం చేనేత కులాల వారే ఉన్నారని, జనాభా ప్రాతిపదికన రాజకీయాలలో మన స్థానాన్ని సాధించటం కోసం శక్తి వంచన లేకుండా కృషిచేయాలని పిలుపునిచ్చారు. రాయలసీమ ప్రాంతంలో ఉన్ననాలుగుజిల్లాలలోపద్మశాలీల ఐక్యత అవసరమని తెలిపారు. అనంతపురం జిల్లాలో నియోజకవర్గాలలో మనవారు మంచికార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు వెళ్లడం అభినందనలు అని కొనియాడారు. భవిష్యత్తులో పేద విద్యార్థులకు జిల్లా పద్మశాలి సంఘం ప్రతిభా పురస్కారాలను అందించాలని ఆకాంక్షించారు. అనునిత్యము సమాజంలో గుర్తింపుకు పాటుపడాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పార్లమెంట్ల వారీగా జిల్లాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆ ప్రకారంగా రాయలసీమ ప్రాంతంలో ఉన్న అన్ని విభజించబడిన జిల్లాల కమిటీలను ఏర్పాటు చేస్తామని తీర్మానం చేశారు. అనంతరం రాయలసీమ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా పద్మశాలి సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అనంతపురం పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు దేవరకొండ నరసింహులు, రాయదుర్గం పద్మశాలి సంఘం అధ్యక్షులు అరవ శివప్ప, కళ్యాణదుర్గం పద్మశాలి సంఘం అధ్యక్షులు వెంకటేశులు, గుంతకల్లు పద్మశాలి సంఘం అధ్యక్షులు పాలాది రామసుబ్బయ్య, తాడపత్రి పద్మశాలి సంఘం సభ్యులు, ఉరవకొండ పద్మశాలి సంఘం సభ్యులు, యాడికి పద్మశాలి సంఘం సభ్యులు, బుక్కరాయ సముద్రం పద్మశాలి సంఘం సభ్యులు, సిండికేట్ నగర్ పద్మశాలి సంఘం సభ్యులు, గుంతకల్లు పద్మశాలి సంఘం సభ్యులు,డి.హీరేహాల్ పద్మశాలి సంఘం సభ్యులు నూతన జిల్లా అధ్యక్షుడిగా జింకా సూర్యనారాయణ, ప్రధాన కార్య దర్శిగా పోతుల లక్ష్మీనరసింహులను సభ్యులు ప్రతిపాదించక సభ్యులు ఏక గ్రీవంతో ఆమోదం తెలపడంతో రాయలసీమ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కొంకతిలక్ష్మీనారాయణ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సలహా దారులు జయరపు చంద్రశేఖర్, నాగమల్ల శంకర్, ప్రధాన కార్యదర్శి నారాయణ వెంకట నారాయణ, నాగమల్లు విశ్వ ప్రసాద్, జానపాటి సత్యనారాయణ, వేల్పుల సాయి కుమార్, మహిళ పద్మశాలి సంఘ సభ్యులు నీలి శ్రీ వాణి, గంజి మోహన్ కుమార్, కాలువ గోపాల్, ఉట్ల రమేష్ బాబు, అనంతపురం నగర పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు దేవరకొండ నరసింహులు ప్రధాన కార్యదర్శి గోరంట్ల చలపతి మరియు అనంతపురం జిల్లా పద్మశాలి సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చేతిపంపులు మరమ్మత్తులు

**రామగిరి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



చేతిపంపులు మరమ్మత్తులు చేయించిన దృశ్యం

మండలంలోని మాదాపురం గ్రామం లో తాగునీటి బోర్లలో నీరు తగ్గుముఖం పట్టింది. దీంతో సర్పంచ్ లింగమ్మ గ్రామంలోని తాగు నీటి బోర్లలో నీరు తగ్గుముఖం పట్టింది. దీంతో సర్పంచు లింగమ్మ గ్రామంలోని చేతిపంపులను మరమ్మత్తులు చేయిస్తోంది. ఎస్సీ కాలనీలోని చేతిపంపు ఆదివారం మరమ్మత్తు చేయించగా నీరు సంవృద్ధిగా వస్తోంది. చేతిపంపులు మరమ్మత్తులు చేయించడంతో కొద్దిగా తాగునీటి సమస్య పరిష్కారమైంది. పంచాయి తీలలో చేతిపంపులు ఉన్నచోట మర మ్మత్తు చేయిస్తున్నట్లు సర్పంచు తెలిపారు. ఎస్సీ కాలనీలో చేతిపంపులు మరమ్మత్తులు చేయించడంతో నీరు వస్తుండటంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఉలవ పంటకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు



ఉలవ పంటకు నిప్పు పెట్టడంతో కాలిపోయిన పంట

**బత్తలపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన బత్తలపల్లిలో ఉలవ పంటకు గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాత్రి నిప్పు పెట్టినట్లు బాధిత రైతు పల్లపోతుల అప్పస్వామి అలియాస్ బురుజు అప్పస్వామి తెలిపారు. బాధిత రైతు తెలిపిన సమాచారం మేరకు వివరాలు.. మండలంలోని గంటాపురం గ్రామానికి చెందిన అప్పస్వామి బత్తలపల్లిలోని ఓ రైతు పొలంలో గొర్రెల కాపర్లు జీవాల మేపులకు ఉలవ పంటను సాగు చేశారు. ఆ తరువాత గొర్రెల కాపర్లు ఇతర ప్రాంతాలకు జీవాలను మేపులకు తీసుకువెళ్లడంతో జీవాలు ఉన్న అప్పస్వామి వారితో ఉలవ పంటను కొనుగోలు చేశాడు. అయితే శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఉలవ పంటకు నిప్పు పెట్టడంతో స్థానికుల సమాచారంతో గ్రామంలో నుంచి పొలం వద్దకు చేరుకుని మంటలను ఆర్పివేశారు. అప్పటికే" మూడు ఎకరాల్లో ఉలవ పంట కాలిపోయినట్లు తెలిపారు. తద్వారా రూ.5వేలు నష్టం వాటిల్లినా. మూగజీవాలకు గ్రాసం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. బాధిత రైతు పోలీసులకు ఫిర్యాదు. చేయడంతో వారు పొలం వద్దకు చేరుకుని పరిశీలించి వెళ్లినట్లు తెలిపారు.

## ఆర్ఇవిఎ యూనివర్సిటీకి చేరుకొన్న ఎపి ఎస్కెయు ఎన్ఎస్ఎస్ ఎన్ఐసి బృందం



ఆర్ఐవిఎ యూనివర్సిటీకి చేరుకున్న ఎపి ఎస్కెయు ఎన్ఎస్ఎస్ ఎన్ఐసి బృందం సభ్యులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త
కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ, రీజినల్ డైరెక్టరేట్ బెంగుళూరు వారు సంయుక్తంగా ఆర్ఇవిఎ విశ్వవిద్యాలయం బెంగళూరులో 7 రోజులు పాటు నిర్వహిస్తున్న జాతీయ సమైక్యత శిబిరం (ఫిబ్రవరి 2 నుండి 8 వరకు)కు ఆంధ్రరాష్ట్రం తరపున శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల బృందం డా.శ్రీధర్ ఆధ్వర్యంలో పాల్గొంటున్నారు.

## " స్పెల్ జ బి" రాష్ట్ర స్థాయికాంపిటీషన్స్‌లో అనంతపురం జిల్లా విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యాలు


అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త
ఇంగ్లీష్ లాంగ్వేజ్ " స్పెల్ జ బి" రాష్ట్ర స్థాయికాంపిటీషన్స్‌లో అనంతపురం జిల్లా విద్యార్థులు 2, ఫస్ట్ ర్యాంక్‌లు సాధించి గోల్డెన్ ట్రోఫీలు అందుకున్నారు. పాఠశాల విద్యాశాఖ ఆంధ్రప్రదేశ్ మార్గదర్శకాలకు అనుగుణంగా 31-01-26న, విజయవాడలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ " స్పెల్ బి " రాష్ట్ర స్థాయి కాంపిటీషన్స్ కార్యక్రమం నిర్వహించబడినది. ఈ పోటీ కార్యక్రమంలో అనంతపురం నుండి జోనల్ స్థాయిలో 22-1-26 నిర్వహించబడిన కార్యక్రమంలో గెలుపొందిన తరగతుల వారీగా 4గురు విద్యార్థులు ఈ రాష్ట్ర స్థాయి కాంపిటీషన్‌కు హాజరు అయ్యారు. ఈ రాష్ట్ర స్థాయి కాంపిటీషన్‌లో కూడా అనంతపురం జిల్లా నుండి క్రింది విద్యార్థులు రాష్ట్ర స్థాయి లో పతకాలు సాధించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎమ్.ప్రసాద్‌బాబు, డిసిఇబి సెక్రటరీ గంధము నేని శ్రీనివాసులు తెలిపారు.

## 3, 4 తేదీల్లో రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు పర్యటన

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు (విజయవాడ)పి. వెంకటప్ప అనంతపురం జిల్లాలో ఈ నెల 3, 4తేదీలలో పర్యటించనున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## .పారిశుద్ధ కార్మికుల పక్షాన నిలిచిన ప్రజాసేవకుడు సింహ..


పారిశుద్ధ కార్మికులకు రూ.2000 సహాయం అందజేస్తున్న సింహ

గార్లదిన్నె, ఫిబ్రవరి 01,ప్రభాత వార్త: గార్లదిన్నె మండలంలోని కల్లూరులో ప్రతి నెల ఒకటవ తేదీన మానవతా దృక్పథంతో, చాలీచాలని జీతాలతో పని చేస్తున్న కల్లూరు గ్రామానికి చెందిన 18 మంది పారిశుద్ధ కార్మికులకు ఎగువపల్లి సింహ ప్రతి నెల రూ.2000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తూ కార్మికులకు అండగా నిలుస్తున్నారు .ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సింహ, ఇప్పటివరకు నిరంతరంగా 18 నెలల పాటు ఈ సహాయాన్ని అందజేయడం విశేషం. ఈ సందర్భంగా సింహ మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా తన సేవలను కొనసాగిస్తానని తెలిపారు.

# తెదేపా తోనే కురుబల గుర్తింపు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ


జ్యోతులు కలశాలతో ర్యాలీగా వస్తున్న మహిళలు.

**( మొదటి పేజీ తరువాయి )** మండల కురుబ సంఘం నాయకులు కి గజమాలతో స్వాగతం పలికారు. డప్పులు, డ్రమ్స్, వాయిద్యాలతో, పెద్ద ఎత్తున బాణసంచా పేలుస్తూ భక్త కనకదాసు విగ్రహం వద్దకు ర్యాలీగా మహిళలు , కురుబలు యువత తరలివచ్చారు. జై కనకదాసు జై జై కనకదాసు నినాదాల నడుమ విగ్రహావిష్క రణతో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి క్రాస్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు జన సందోహంగా ఆ ప్రాంతమంతా మారిపోయింది ఏర్పాటు చేసిన సభలో ఎంపీ బి కే పార్థసారథి,మంత్రి సవితమ్మ మాజీ మంత్రి శంకర్ నారాయణ, కేటీ శ్రీధర్,మాట్లాడుతూ కురుబ కులస్తులు విద్య, ఉద్యోగం, వ్యాపారం రాజకీయం అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండాలన్నారు.కురుబ కులస్తుల చిరకాలంగా ఎదురుచూస్తున్న శ్రీ భక్త కనకదాసు జయంతిని అధికారకంగా రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించడానికి శాశ్వత జీవో కూడావిడుదల చేశామన్నారు. అదేవిధంగా గుడికట్ల పూజారుల గౌరవేతనం ధూప దీప నైవేద్యాలకు ,అందచేయ బోతున్నామన్నారు. ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ద్వారా వివరాలు సేకరిస్తున్నామన్నారు.విద్యతోనే కురుబల అభివృద్ధి సాధ్యమని ప్రతి కుటుంబంలోనూ విద్యావంతులగా తీర్చిదిద్దుకొనే బాధ్యత ప్రతి కుటుంబంలో ఉండాలని ఇతర కులస్తులతో ఐక్యమత్యంతో కురుబలు మెలగాల్సిన అవసరముందన్నారు.కురుబ, సామాజిక వర్గమంతా ఒక్కటేనని, వారంతా ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే కనకదాసు విగ్రహాలతో పాటు 8 కళ్యాణ మండపాలు ఏర్పాటు చేశామన్నారు. విద్యతోనే పేదరికం దూరమవుతుందని, అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందడానికి సాధ్యమవుతుందని తెలిపారు.అదేవిధంగా మండల కేంద్రంలో నిర్మించ బోయే కనకదాసు కళ్యాణ మండపం కోసం నా సొంత నిధులతో 10 లక్షల 16 రూపాయలు అందచేస్తానని మంత్రి సవితమ్మ వెల్లడించారు , ఏపీ పార్థసారథి ఎంపీ నిధుల కింద , 80 లక్షల దాకా అందజేస్తామ న్నారు.సోమందేపల్లి కురుబ సంఘం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని 10వ తరగతిలో ఉత్తీర్ణులైన నిరుపేద కురుబ కుటుంబాలకు కురుబ సంగం అండగా ఉండటం ఎంతో అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా కురబలంతా ఐకమత్యంతో ఉండాలని, ఏ రాజకీయ పార్టీలో ఉన్న వారిని ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీ పార్థసారథి తనయుడు సాయి కళ్యాణ్,జిల్లాకురవ సంఘం నాయకులు, మాజీ జెడ్పిటిసి కురువ రామకృష్ణ, మాజీ కన్వీనర్ కురువ సిద్ద లింగప్ప , చాకర్లపల్లి కురువ శ్రీరాములు, కొత్తపల్లి గంగాధరప్ప టీచర్ , ముద్దపకుంట సర్పంచ్ కిష్టప్ప,మండల కురుబ సంగం అధ్యక్షుడు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు చిన్నకొడపల్లి నారాయణ, భీమ్ రామకృష్ణ ,మండల ప్రధాన కార్యదర్శి జెసిబి మారుతి, సహాయ కార్యదర్శి నీలప్ప గారి శివయ్య, కోశాధికారి సైకిల్ ఆంజనేయులు, జెసిబి శ్రీధర్, జెసిబి రంగా, కురుబ సోమప్ప, మైలారప్ప, భాస్కర్, సాయిరాం, హరి, మంజునాథ్, ఈశ్వర్ ప్రసాద్, రామాంజనేయులు, వాటర్ సర్వీస్ ధను, శేషప్ప, మల్లికార్జున, గోపాల్,తోపాటు వేలాదిమంది మహిళలు యువత కురుబలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా ఇంచార్జి కలెక్టర్‌సి.విష్ణు చరణ్


జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సి ,విష్ణు చరణ్

అనంతపురం కలెక్టరేట్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త
మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. నేడు అనగా సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నేడు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్


ఈఎండి శివశంకర్

అనంతపురం కలెక్టరేట్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త
విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 ,30 గంటల వరకు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా , తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు. సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమంతో పాటు సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 నుంచి 9:30 వరకు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని సిఎండి తెలిపారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు ఈ క్రింద పేర్కొన్న నంబర్లకు కాల్ చేయవచ్చునని తెలియజే శారు. తిరుపతి: 871265 2679, చిత్తూరు: 799314 7979, నెల్లూరు: 08 61 2320427, అన్నమయ్య: 9440 817449 ,కడప: 0856 2242 457, కర్నూలు: 7382614308 ,నంద్యాల: 73826 18976, అనంతపురం: 9154790350 ,శ్రీసత్య సాయి జిల్లా 9963707847,ఈ సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు

# రైతులకుఉపయోగపడని కేంద్ర బడ్జెట్

### - రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి చిరుతల మల్లికార్జున

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతుల ఆదాయం పెంపుకు గాని వ్యవసాయ అభివృద్ధికి రైతుల అప్పుల రద్దు గాని రైతులు పండించిన పంటలకు మద్దతు ధరగాని ఏమాత్రం దోహదపడలేదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సి మల్లికార్జున ఒక ప్రకటనలో విమర్శించారు. 5347 లక్షల కోట్లు అంచనా వ్యాయంతో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో దేశానికి ఆహారాన్ని అందిస్తున్న వ్యవసాయ రంగాలకు నామమాత్రం నిధులు కేటాయించడం జరిగిందని.. 60 శాతం నిరసిస్తున్న గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూడా తక్కువ నిధులు కేటాయించడం జరిగిందని గ్రామీణ సీమలు వ్యవసాయ అభివృద్ధి చెందకుండా దేశ ఆర్థిక అభివృద్ధి ఎలా ముందుకు పోతుందన్నారు. ఈ రెండింటికీ నిధులు పెంచడానికి పునరాలోచించాలని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడానికి ధరలో స్థిరీకరణ నిధులకు ఏమాత్రం ఉపయోగపడని విధంగా బడ్జెట్‌లో నిధులు పెంచలేదని కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు అప్పులను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం ఆత్మహత్యలు చేసుకుంటున్నా వ్యవసాయ భారమై నష్టపోతున్న రైతాంగ అప్పులు రద్దు చేయడానికి ఏమాత్రం ప్రస్తావించడం లేదన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని అధికారం లోకి వచ్చిన నరేంద్ర మోడీ రైతులను అప్పులు పాలు చేసిందన్నారు. పెట్టుబడి ఖర్చులు పెరిగిన నేపథ్యంలో పెట్టుబడి సహాయం పెంచకపోవడం రైతాంగానికి అన్యాయం జరిగింది. ఇది పూర్తిగా రైతులకు ఉపయోగపడని బడ్జెట్ అని వ్యవసాయానికి కేంద్ర బడ్జెట్లో 10 కేటాయిస్తూనే రైతులకు ఉపయోగపడుతుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తుంది..

# గార్లదిన్నెలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం.

### .మాఘమాసం రెండవ ఆదివారం ఘన ఆరంభం - భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం..


పుష్పాలతో అలంకరించిన స్వామివారు.

గార్లదిన్నె,ఫిబ్రవరి 01,ప్రభాతవార్త:
అనంతపురం జిల్లా గార్లదిన్నె మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఈ ఏడాది మాఘమాసం రెండవ ఆదివారం బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల ప్రారంభ సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది.ఈ బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఆలయ కమిటీ ముందుగానే విస్తృత ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారు లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహిం చనున్నారు .ప్రధాన ఘట్టాలుగా ఫిబ్రవరి 7న రథోత్సవం, ఫిబ్రవరి 8న కళ్యాణోత్సవం, ఫిబ్రవరి 14న ధ్వజావరోహణం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఉత్సవాల కాలంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్న దాన కార్యక్రమాలు, తాగునీటి సౌకర్యం, వైద్య శిబిరాలు, భద్రతా చర్యలు చేపట్టినట్లు ఆలయ కమిటీ వెల్లడించింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశముండటంతో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసి స్వామివారి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# ప్రారంభమైన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు


పరీక్షల నిర్వహణను పరిశీలిస్తున్న అధికారులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త
జిల్లాలో ఆదివారం నుండి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరము జనరల్ విద్యార్థులకు పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలు మొదటి స్పెల్ 62 పరీక్ష కేంద్రాలలో, ఒకేషనల్ విద్యార్థులకు రెండవ స్పెల్ 9 పరీక్ష కేంద్రాలలో ప్రారంభమైనవి. పరీక్షలు ఉదయం 9ఎఎం నుండి 12 మధ్యాహ్నం, మధ్యాహ్నం 2 నుండి 5 పిఎం వరకు రెండు సెషన్‌లలో జరిగినవి. ఈ రోజు ఉదయం జరిగిన పరీక్షలకు జనరల్ విద్యార్థులు 2904 గాను 2847 మంది హాజరు కాగా 57 మంది గైర్హాజర్ కావడం జరిగినది. ఒకేషనల్ విద్యార్థులు 1086 గాను 981 మంది హాజరయ్యారు. 105 మంది గైర్హాజరయ్యారు. అలాగే మద్యాహ్నం జరిగిన జరి గిన పరీక్షలకు 2008 గాను 1967 మంది హాజరయ్యారు. 41 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 881గాను 850 మంది హాజరయ్యారు. 31 మంది గైర్హాజరయ్యారు. కన్వీనర్ ప్రాంతీయ పర్యవేక్షణాధికారి 05 పరీక్షా కేంద్రాలను, జిల్లా వృతి విద్యా శాఖాధికారి గురువయ్య చెట్టి 08 పరీక్షాకేంద్రాలను పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు 8 పరీక్షాకేంద్రాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులు 9 పరీక్షాకేంద్రాలను తనిఖీ చెయ్యడం జరిగినదని, ప్రాక్టికల్ పరీక్షలు కెమెరాల పర్యవేక్షణలో పకడ్బందీగా నిర్వహించడం జరిగినదిని, అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని కన్వీనర్, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటి మరియు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి యం.వెంకటరమణ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# బీసీవై పార్టీ స్టేట్ కమిటీలో జిట్టా రామ్మోహన్‌కు కీలక బాధ్యత


జిట్టా రామ్మోహన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త
భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై) నూతనంగా ప్రకటించిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో అనంతపురం జిల్లాకు చెందిన బలమైన యువజన నాయకుడు జిట్టా రామ్మోహన్ యాదవ్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు. పార్టీ పట్ల ఆయనకున్న విధేయత, క్షేత్రస్థాయిలో ప్రజలతో, ముఖ్యంగా యాదవ సామాజిక వర్గంతో ఆయనకున్న సత్సంబంధాలను గుర్తించిన పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్.. జిట్టాను ఈ పదవికి ఎంపిక చేశారు. ఈ నియామకంపై రామ్మోహన్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీసీవై పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో తనకు స్థానం కల్పించిన తమ అధినేత రామచంద్రయాదవ్‌కు హృదయపూర్వక కతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఆయన అడుగుజాడ ల్లో నడుస్తూ, పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేస్తానని, అనంతపురం జిల్లాలో పార్టీని మరింత పటిష్టం చేయ డానికి, బడుగు బలహీన వర్గాల గొంతుకగా నిలవడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడతానని జి ట్టా రామ్మోహన్ యాదవ్ స్పష్టం చేశారు.

# జనసంద్రమైన అశ్వత్థం


శ్రీఅశ్వత్థనారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం


శ్రీచక్రభీమ లింగేశ్వర స్వామికి పూజలు చేసిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త
పెద్దపప్పూరు మండలం చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పవిత్రపుణ్యక్షేత్రం అశ్వత్థం మాఘమాసం రెండవ ఆదివారం, మాఘపౌర్ణమి సందర్భంగా భక్తులతో జనసంద్రమైంది. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్నానఘట్టాలతో పాటు పెన్నానదిలో మాఘస్నానాలు ఆచరించి ఆలయం ఆవరణలో పొంగులు ఏర్పాటు చేసి స్వామివారికి నైవేద్యంతో పాటు బియ్యం, బ్యాల్లు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ క్షేత్రంలో శివకేశవులు అయిన శ్రీచక్రభీమలింగేశ్వరస్వామి, శ్రీఅశ్వర్థనారాయణస్వామి ఎదురుగా ఉండడం విశేషం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆదేశాల మేరకు బారికేడ్లు, చలువపందిళ్లు, ప్రత్యేక తాగునీటి వసతి ఏర్పాట్లు చేపట్టారు. జిల్లా నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఆలయ ఇఒ సుబ్రమణ్యం, ఆలయ కమిటీ చైర్మన్ శివశంకర్‌రెడ్డి, సిబ్బంది గుర్రప్ప, అరుణ్, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలి ంగేశ్వరస్వామికి ఉదయం అర్చకులు బాలసుబ్రమణ్యశర్మ అభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. తాడిపత్రి ఆర్టీసి డిపోవారు తిరుణాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపారు. పలువురు స్వచ్ఛంధ సంస్థలవారు భక్తులకు తాగునీరు, అన్నదాన కార్యక్రమాలను విరివిగా చేపట్టారు. ఆలయం ఆవరణలో గాజుల అంగళ్లు, దేవతామూర్తుల ఫోటోల అంగళ్లు, మిఠాయి దుకాణాలు, చెరుకు అంగళ్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. తిరుణాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాడిపత్రి రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## వైఎస్ఆర్ సీనియర్ నాయకులు తరిమెల పెద్ద రంగారెడ్డి మృతి


తరిమెల పెద్ద రంగారెడ్డి (ఫైల్ ఫోటో)

శింగనమల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త
మండల పరిధిలోని తరిమెల గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు తరిమెల పెద్ద రంగారెడ్డి ఆదివారం అనారోగ్యంతో మృతి చెం దాడు. ఆయన మరణ వార్త తెలుసుకున్న గ్రామ ప్రజలు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సోమవారం తరిమెల గ్రామంలో 9 నుంచి 10:30 గంటల వరకు అంత్యక్రియలు జరుగునని వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

## కాపునాడు అధ్యక్షులుగా తోట ఓబులేసు ప్రమాణ స్వీకారం


తోట ఓబులేసును సన్మానిస్తున్న దృశ్యం

శింగనమల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త
శింగనమల నియోజకవర్గం కాపునాడు అధ్యక్షులుగా తోట ఓబులేసు ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని దుర్గాంజినేయ స్వా మి కొండపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాయలసీమ జోన్ కమిటీ అధ్యక్షులు పూల పాండు రంగయ్య, అనంతపురం జిల్లా అధ్యక్షులు రాపా ధనుంజయ ఆధ్వర్యంలో శింగనమల నియోజకవర్గం కాపునాడు అధ్యక్షులుగా తోట ఓబులేసును నియమించారు. అనంతరం మండల అధ్యక్షులుగా గార్లది న్నె మండలం కావేటి గణేష్, యల్లనూరు మండల అధ్యక్షులుగా డిష్‌రా మ్మోహన్, పుట్లూరు మండల అధ్యక్షులుగా రవి సుధాకర్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం మహేష్, పద్మరాజు, శ్రీరా ములు, మురళీ, చంద్రమోహన్, రామాంజినేయులు, పూలగోవిందరా జులు, శంకర్‌నారా యణ, సత్యనారాయణ, విజయ్‌భాస్కర్, వెంకటనారాయణ, ధనుంజయ, ప్రవీణ్‌కుమార్, కాపు సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ అశ్వర్థనారాయణస్వామిని దర్శించుకున్న ఆలూరు దంపతులు


పూజా కార్యక్రమంలో ఆలూరు దంపతులు

శింగనమల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త
పెద్దపప్పూరు మండల కేంద్రంలో కొలువైన శ్రీఅశ్వర్థ నారాయణస్వామిని శింగనమల మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి ఆశీర్వాదం పొందారు. ఆలయ ప్రాంగణంలో కొద్దిసేపు గడిపిన తర్వాత వారు మాట్లాడుతూ..ప్రజలకు శాంతి, సుఖసంతోషాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందించారు.

## బండ్లపల్లి లో ఘనంగా మాఘ పౌర్ణమి పూజలు


భాగవత సప్తాహం నిర్వహిస్తున్న దృశ్యం

నార్పల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో ఆదివారం మాఘ పౌర్ణమి సందర్భంగా స్థానిక దేవాలయాల్లో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఉన్నా అతి పురాతన శివాలయములో స్వామి వారికివిశేషంగా పూజలు నిర్వహించారు. స్వామికి అర్చన, అభిషేకం, మహమంగళ హారతులు ఇచ్చారు. అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయంలో గత ఏడు రోజుల నుండి భాగవత సప్తహ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 200 మంది భాగవతులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా గ్రామంలో దేవాలయాల్లో గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం సాయంత్రం పౌర్ణమి నీ పురస్కరించుకొని కుర్లపల్లి మల్లేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని శివ స్వాములు గ్రామస్తులు గ్రామస్తులు ఐకమత్యంతో నిర్వహించడం విశేషం, సాయంత్రం లక్ష్య దీపోత్సవం వైభవంగా జరిగింది.

## శ్రీ కళాపీఠం ప్రారంభం


శ్రీ కళా పీఠం ప్రారంభిస్తున్న దృశ్యం

అనంతపురం వైద్యం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త
అనంతపురం నగరంలో శ్రీ కళా పీఠం నూతన కార్యాల యాన్ని వ్యవస్థాపకులు ఉమాదేవి అధ్యక్షతన ఆదివారం లాంఛన ంగా ప్రారంభించారు ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథులుగా అనం తపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ వ్యక్తిగ త సహాయకులు శివ పోస్టల్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు శ్రీకృష్ణ యాదవ్ ఆర్యవైశ్య సంఘం నాయకులు సత్య రామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ సాహిత్యము కళలు సమాజాన్ని సరికొత్త దిశగా నడిపించే శక్తులని పేర్కొన్నారు శ్రీకాళ పీఠం వేదికగా సాహితీ చర్చలు సాహితీ కార్యక్ర మాలు విరివిగా నిర్వహించుకునే అవకాశం దొరుకుతుందని పేర్కొన్నారు.

# అంగరంగవైభంగా బొలికొండ శ్రీ రంగనాథస్వామి రథోత్సవం

**( మొదటి పేజీ తరువాయి )** అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్బన్ సిఐ రామారావు ఆధ్వర్యంలో ఎస్ఐలు సురేష్‌బాబు, నాగప్ప, అమీర్, సిబ్బంది భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రజల రాకపోకలను పురస్కరించుకుని గుత్తి, తాడిపత్రి, గుంతకల్లు డిపోల నుండి ప్రత్యేక బస్సులను నడిపారు. దేవస్థానం సమీపంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు, దుకాణాలు ప్రజలను అలరించాయి. ఉత్సవాల సందర్భంగా ప్రతి రోజు స్వామివారిని వివిధ వాహనాలపై ఊరేగించారు. తెల్లవారుజామున జరిగిన కళ్యాణోత్సవానికి వేల సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయియి. తిరుణాలకు పందేరపు బండ్లతో భక్తులు పాల్గొన్నారు. భక్తులు గోవింద నామస్మరణతో రథాన్ని లాగుతూ ముందుకు సాగారు. భక్తులు తమ కోర్కెలు నెరవేరాలంటూ రథ చక్రాల కింద గుమ్మడికాయలు వేస్తూ తమ మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుమునుపు రంగనాథస్వామి, శ్రీదేవి, భూదేవి ఉత్సవ విగ్రహాలను రథంపై వుంచి పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రంగనాథస్వామి రథోత్సవంలో భారీగా పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కిక్కిరిసింది. తిరుణాల సందర్భంగా ఏర్పాటు చేసిన రంగులరాట్నాలు, జెయింట్‌వీల్ ప్రజలను ఆకట్టుకున్నాయి. భక్తులు తమ మొక్కులు చెల్లించుకునేందుకు సనాతన సాంప్రదాయరీతిన ఎద్దుల బండ్లతో ఆలయం చుట్టూ ప్రదక్షిణ గావించారు.

# వైభవంగా వేంకటరమణుని బ్రహ్మరథోత్సవం

**( మొదటి పేజీ తరువాయి )** భక్తులు నినాదాలు చేస్తూ రథాన్ని లాగారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్, ఎమ్మెల్యే పిఏ బాలాజీ, ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు రాము, టిడిపి సీనియర్ నాయకులు మంగేష్, లేపాక్షి ఆలయ చైర్మన్ రమానందన్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. రథోత్సవం సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. రాజేంద్ర గుప్తా, దాస సందేశ్, దాస గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. హిందూపురం తిరుమల పాదయాత్ర బృందం అన్న వితరణ చేశారు. డి.ఎస్.పి మహేష్, సిఐలు రాజగోపాల్ నాయుడు, జనార్ధన్, కరీం ఆధ్వర్యంలో పోలీస్ బందో బస్తు నిర్వహించారు. అనంతరం సాయంకాలం గాంధీ సర్కిల్ వరకు మరల రథోత్సవం నిర్వహించారు.

